ఎండిపోతున్న వరిచేలను కాపాడే ప్రయత్నంలో రైతులు

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావిలో నీళ్లు లేక ఎండిపోతున్న వరిచేలు. పెట్టుబడులు తెచ్చి వరి నాట్లు వేసుకొని పంట కోసం వేచి చూస్తున్నా రైతులకు కన్నీళ్ళే మిగిలేలా ఉన్నాయి. ఎలాగైనా పంటను కాపాడుకోవాలన్న తపనతో రాత్రింబవళ్లు నిద్రలేక టాంకర్లతో నీటిని తెచ్చుకొని పొలాలకు పెడుతున్న యువరైతు మెట్టు ప్రవీణ్‌కుమార్. నీళ్ల లేక రైతులు తీవ్ర ఆవేదన గురవుతున్నారు.ప్రభుత్వమే ఆదుకొని నష్టపరిహారం కింద ఎకరానికి 20వేల రూపాయలు తక్షణ సహాయం చేయాలని పిట్టంపల్లి గ్రామ రైతు సంఘం అధ్యక్షులు మెట్టు చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతందని డాక్టర్ పుల్లారావు అన్నారు. ఆదివారం పట్టణంలో మేకల అభినవ స్టేడియంలో డాక్టర్ అసోసియేషన్ డీపీఎల్ నల్గొండ 2025 ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు స్నేహపూర్వక సంబంధాల్ని పెంపొందిస్తాయన్నారు. డాక్టర్స్ నిరంతరం ఎంతో మానసిక ఒత్తిడితో అవిశ్రాంతంగా పని చేస్తారని, కొంత ఆటవిడుపుగా ఉంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, వినయ్, మనోహర్, సంతోష్, రాఘవేంద్ర, వెంకటేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టీజీ సెట్- 2025 ప్రవేశ పరీక్ష

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ గురుకులాలలో 5వ తరగతిలో ప్రవేశానికి, అలాగే ఎస్సీ, ఎస్టీ గురుకులాలలో 6,7 8,9 తరగతులలో బ్యాక్ లాగ్ ఖాళీల ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన టీజీ సెట్- 2025 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఆదివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి బైపాస్ వద్ద ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నిర్వహించిన టి జి సెట్ ప్రవేశ పరీక్షను తనిఖీ చేశారు. ప్రవేశ పరీక్షకు మొత్తం 12929 మందివిద్యార్థులను కేటాయించగా, పరీక్షకు 12,503 మంది విద్యార్థులు హాజరయ్యారని, 426 మంది విద్యార్థులు గైర్ హాజరైనట్లు తెలిపారు. 96.71 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజకుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం కాటికాపర్లను, బేగరీలను ఆదుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి



కాటి కాపరులను, బేకరీలను ప్రభుత్వం ఆదుకోవాలని మాల మహానాడు మండలాధ్యక్షులు గాదరి జంగయ్య, రాష్ట్ర నాయకులు నల్లవెల్లి సంజీవ అన్నారు. ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలో అన్ని గ్రామాలలోని కాటికాపర్లు బేగరీల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఒక వ్యక్తి చనిపోతే, చనిపోయిన వ్యక్తి ఇంటి నుండి స్మశాన వాటికలో జరిగే ప్రతి శవపేటిక నుండి, మృతదేహం కాల్చేవరకు వెంట ఉండి అన్ని కార్యక్రమాలు చేసే కాటికాపారులను, బేగరి వాళ్లను ప్రతి గ్రామంలో చిన్నచూపు చూస్తున్నారని తక్షణమే వారిని గుర్తించి ప్రభుత్వం వారికి నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. చనిపోయిన వ్యక్తి స్మశానానికి తీసుకు వెళ్లాలంటే అప్పుడు బేగరి వాళ్ళు కాటికాపర్లు గుర్తుకొస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కాటికాపరులను బేగరిని ఆదుకోలేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి వారిని గుర్తించి వారి కుటుంబాలకు తగిన సాయం చేయాలని వారు కోరారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా కాటికాపరులను ఏ జాబితాలో చేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బేకరీ కాటికాపర్ల సంఘం మండల అధ్యక్షునిగా నిమ్మ చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా గోరేటి సాలయ్య, కార్యదర్శులుగా నల్లవెల్లి సురేష్ యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించారు.

స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే జయంతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



సంఘ సంస్కర్త,స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ గాడ్గే మహారాజ్ 149వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు సంత్ గాడ్గేబాబ మహారాష్ట్రలోని సామాన్య కులవృత్తి చేసుకునే రజక కులంలో పుట్టి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గ్రామాలలో ప్రజలను చైతన్యం చెస్తూ, పరిశుభ్రత గురించి బోధించేవారు. బోధించడమే కాకుండా ఆయన వెళ్లిన ప్రతి గ్రామంలో ఆ ఊరిలోకి ప్రవేశించగానే తన దగ్గర ఉన్న చీపురుతో మురికి వాడలు శుభ్రం చేసేవారు. భారతదేశ స్వచ్ఛ భారత్ పితామహుడు అనే పేరు ఆయనకు ఉంది. మనుషుల్లో పేదరికం అసమానతలు పోవాలంటే అది చదువు ద్వారానే సాధ్యమని చెప్పి ఊరూరా తిరుగుతూ బిచ్చమెత్తి వచ్చిన డబ్బులతో పాఠశాలలు, వైద్యశాలలు నిర్మించారనీ లింగంగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, దోనేటి శేఖర్ ,కుమ్మరి కుంట్ల సుధాకర్ ,మహేష్, మదన్ ప్రసాద్, రాకేష్, గణేష్, నవాజ్, శివ, చింటూ, వెంకటేష్, పవన్, రమేష్, నరేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులుగా జగన్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈ నెల 19, 20వ తేదీలలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల్లో జిల్లా కమిటీ సభ్యుడిగా మూడవ జగన్‌నాయక్‌ను ఎన్నుకున్నారు. మిర్యాలగూడ డివిజన్‌లో మిర్యాలగూడ టౌన్ కార్యదర్శిగా మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడుగా కొనసాగుతున్న జగన్ నాయక్‌ను ఇప్పుడు నల్గొండ జిల్లా కమిటీ సభ్యుడుగా ఎన్నుకున్నారు. అదే విధంగా జిల్లా కమిటీ సభ్యులుగా వీరన్న, సంపత్, నుమాన్, ప్రసన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భవిష్యత్తులో బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తూ, మిర్యాలగూడ నియోజకవర్గంలో బలమైన విద్యార్థి సంఘంగా ముందు వరుసలో ఉంచడం కోసం రాజీ లేని సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యారంగా సమస్యలు, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8000 కోట్ల పైచిలుకు రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించలన్నారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం పై సమగ్ర విచారణ చేయాలి

నవతెలంగాణ-చండూరు



ఎస్ఎల్‌బీసీ దోమలపెంట దగ్గర జరుగుతున్న పనులలో పనిచేస్తున్న కూలీలపై ప్రమాదం సంభవించడం చాలా బాధాకరమైన విషయం, ఎనిమిది మంది కార్మికులు గల్లంతు అయ్యి 24 గంటలు గడుస్తున్న ఇప్పడి వరకు వారిని బయటకు తీయకురాకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యమని, వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గతంలో భారీ వర్షాల కారణంగా అక్కడ మిషన్లన్నీ నీటమునిగిన విషయం తెలిసిందేనన్నారు. అయినప్పటికీ హడావుడిగా రాష్ట్ర ప్రభుత్వం పనులు మొదలుపెట్టి ముందస్తు జాగ్రత్తలు లేకుండా ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో కనిపెట్టకుండా నిన్న జరిగిన ప్రమాదానికి కారణ మైందన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు జయప్రకాష్ నారాయణ, ఇంజనీరింగ్ కంపెనీ యాజమాన్యం నిర్లక్యం వహించడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగు తున్నా యన్నారు. వీటికి కాంట్రాక్టర్‌గా ఉన్న జయప్రకాష్ నారాయణ పూర్తి బాధ్యత వహించాలని కోరారు.

పేదలు వసతి గృహాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పేద ప్రజల అవసరాల కోసం నూతనంగా నిర్మించిన వసతిగృహాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో 28 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వసతి గృహాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో పేద ప్రజలు చిన్నచిన్న శుభకార్యాలు జరుపుకునేందుకు ఈ వసతి గృహం ఎంతో వినియోగపడుతుందని అన్నారు. దీని నిర్మాణానికి తాను రూ.8 లక్షల విరాళం అందించడం జరిగిందని ఇంకా మిగిలిన మొత్తాన్ని కూడా దాతల ద్వారా సేకరించి ఈ భవన నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో పేదలు వారి పిల్లల పుట్టిన రోజులు నూతన వస్త్రాలంకరణ శుభకార్యాలు జరుపుకునేందుకు చక్కగా ఉపయోగపడుతుందని అన్నారు ఇక్కడ అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందని గ్రామ ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ఉన్నారు.

అందని ద్రాక్షలా రైతు భరోసా పథకం

- మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన

నవతెలంగాణ-వేములపల్లి



పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందించే రైతు భరోసా పథకం రైతులకు అందరి ద్రాక్షలా మారిందని మాజీ వైస్ ఎంపీపీ పాదురి గోవర్ధన అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం రైతాంగానికి ఇప్పటివరకు మూడు విడతలుగా మూడు ఎకరాల వరకు రైతు బంధు నిధులు విడుదల చేశారన్నారు. కొంతమంది రైతులకు ఎకరం, అరెకరం వరకే డబ్బులు జమ అయ్యాయని తెలిపారు. ఎకరాలు ఉన్న రైతు పాస్‌బుక్‌లో రెండు, మూడు సర్వే నెంబర్లు ఉంటే ఒక సర్వే నెంబర్ కు పడితే మరో సర్వే నెంబర్‌కు పడకపోవడం గమనార్హం. ఒకే రైతుకు చెందిన మూడు ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులు జమ కాకపోవడం ప్రభుత్వం, వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం అన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులను అడిగితే సాంకేతిక లోపం అని కాలం వెల్లబుచ్చుతున్నారాన్నారు. ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల ప్రారంభించి నెల రోజులు గడుస్తున్న పూర్తి స్థాయిలో భరోసా నిధులు జమ కాకపోవడం వలన రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మార్చి 31 వరకు రైతు భరోసా పూర్తి స్థాయిలో రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పాదూరు శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, మండల నాయకులు పతాని శ్రీను, అయితగాని విష్ణు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చండూరు

నల్గొండ జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి సొటోకన్ కరాటే పోటీల్లో చండూరు పాఠశాలల విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించినట్లు కరాటే మాస్టర్ కారింగు రవి తెలిపారు. ఛాం పియన్ షిప్ పోటీలలో చండూరు నుంచి 30 మంది విద్యార్థులు గెలుపు పొందారని తెలిపారు. ఈ పోటీలకు చండూరు నుంచి గీత విద్యాలయం, గాంధీ విద్యాలయం, సన్‌షైన్ స్కూల్, మరియానికేతన్, కస్తూర్బ గాంధీ స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్స్ రాపోలు సుదర్శన్, కల్లూరి నగేష్, నాగార్జున, శ్రీధర్ మాస్టర్లు కలిసి చండూరు పాఠశాలల విద్యార్థుల కరాటే మాస్టర్ కారింగు రవిని ఘనంగా సన్మానించారు.

పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర



నల్లగొండ జిల్లా ఉషా గార్డెన్స్‌లో సాగర్ రోడ్ నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామస్తులు అయిన కేశబోయిన జానయ్య గౌడ్-ఉమ దంపతులను, కోట మైసమ్మ దేవాలయం అమ్మ ఫంక్షన్ హాల్‌లో మాడుగులపల్లి మండలం గజలాపురం వాస్తవ్యులు యల్లెబోయిన చినవెంకటయ్య యాదవ్-లక్ష్మమ్మ ఆహ్వానం మేరకు లింగస్వామి యాదవ్-స్వాతి దంపతులను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి ఆదివారం హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, బాబుసాయిపేట మాజీ సర్పంచ్ శ్రావణ్‌కుమార్, ఉప సర్పంచ్ కృష్ణయ్య, గోపగాని మట్టయ్య, పోలోజు రమేష్ చారి, వంగాల భాస్కర్ రెడ్డి, గజ్జల శివారెడ్డి, అనుముల కోటేష్, కోడుమూరు నారాయణరెడ్డి, వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్ మరియు పాల్గొన్నారు.

కిష్టరాయన్‌పల్లి ప్రాజెక్టు పనుల అడ్డగింత



నవతెలంగాణ-నాంపల్లి

డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నాంపల్లి మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న కిష్టరాయన్ పల్లి ప్రాజెక్టు ముంపు గ్రామమైన లక్ష్మణాపురం నిర్వాసితులు ఆదివారం ప్రాజెక్టు నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మణాపురం గ్రామం పూర్తిగా ప్రాజెక్టులో మునిగిపోవడం జరుగుతుందని ఇప్పటివరకు ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వచ్చిన వాళ్ళకి అమౌంట్ ఇవ్వలేదని, 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2017లో చనిపోయిన వారికి ప్యాకేజీ రాలేదని, 327 సర్వేనెంబర్ రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తూ పనులు చేస్తున్నారని కాబట్టి పనులు అడ్డుకోవడం జరిగిందని తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం మండల కేంద్రంలోని కొండపాక గూడెంనకు చెందిన మేక నర్సిరెడ్డి కుమార్తె సారిక వివాహ మహోత్సవానికి పట్టణ కేంద్రానికి చెందిన కనుకుర్తి సత్యనారాయణ కుమారుని వివాహ మహోత్సవానికి పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

నవతెలంగాణ-నకిరేకల్



తెలుగుదేశంను, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అవహేళనగా వ్యాఖ్యానించడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మెయిన్ సెంటర్‌లో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి నక్కారాంభనేష్ ముదిరాజ్, భువనగిరి పార్లమెంటు కమిటీ కార్యదర్శి లింగాల యాదయ్య, నకిరేకల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అంతటి రాములుగౌడ్, నాయకులు దోనాల వెంకటరెడ్డి, బందారంపు శివరాంప్రసాద్, చింతా రాజు, చింత లక్ష్మణ్, శ్రీపాద నందకుమార్, గాజుల భిక్షమయ్య, నిమ్మల సైదులు, అంతటి సైదులు, అంతటి రాములు పాల్గొన్నారు.

కృష్ణవేణి స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చండూరు



స్థానిక కృష్ణవేణి పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు రాజకీయ నాయకులుగా, ప్రభుత్వ అధికారులుగా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలను ఎంతో ఉత్సాహంతో పాల్గొని బోధించారు. భారీ ర్యాలీతో పాఠశాలకు చేరుకొని పాఠశాలలో మాక్‌అసెంబ్లీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎలా చేరుకోవాలో తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌కె.మహబూబ్ అలీ,ఇన్‌చార్జి కె.స్వప్న, అకౌంటెంట్ సిహెచ్.సరిత,వైస్ ప్రిన్సిపాల్ జి. మీలకిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవనీత్ చికిత్సకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణం లోని శివాజీన గర్‌లో నివాసముంటున్న అలిసేరి శ్రావణి కుమారుడు నవనీత్ లివర్, క్లోమం అవయ వాలకు సంబం ధించిన అనారోగ్య సమస్య లతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆ కుటుంబానికి ఆదివారం రూ.22 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, కందగట్ల సందీప్, గోలి పద్మ, నరేందర్, నాగాచారి, సంతోష్, శ్రీను పాల్గొన్నారు.

నాలుగు కాళ్లతో జన్మించిన కోడిపిల్ల



నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం బట్టుగూడెం గ్రామానికి చెందిన కూన్ రెడ్డి నారాయణరెడ్డి జయమ్మ దంపతులు పెంచుకుంటున్న కోళ్లలో ఒక కోడి 04 కాళ్ల కోడి పిల్లకు జన్మనిచ్చింది. వారు పెంచుకుంటున్న ఒక కోడిని పొదుగేయగా శుక్రవారం పది పిల్లలు బయటికి వచ్చాయి. అందులో ఒక కోడిపిల్ల నాలుగు కాళ్లతో ఉండి మిగతా కోడి పిల్లల లాగే తల్లి కోడి వెంట తిరుగుతోంది. నాలుగు కాళ్ల కోడిపిల్ల జన్మించడంతో గ్రామస్తులు తండోప తండాలుగా తిలకించేందుకు వస్తున్నారు. ఈ విషయమై ఆదివారం వెటర్నరీ డాక్టర్‌ను నులక నాగార్జున్ రెడ్డిని సంప్రదించిగా జన్యుపరమైన వ్యాధి కారణంగా ఇలాంటివి జరుగుతుంటాయని పేర్కొన్నారు.

గ్రామ దేవతల గుడుల నిర్మాణానికి విరాళాలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లిలోని గ్రామదేవతల గుడుల నిర్మాణానికి చౌటబావి గ్రామస్తులు సోమ లక్ష్మారెడ్డి రూ.10,000, సోమ సుధాకర్‌రెడ్డి రూ.5,000, సామ సోమిరెడ్డి రూ.5,000, సామనర్సిరెడ్డి రూ.10,000, కళ్లెం ముత్యంరెడ్డి రూ.10,000, సోమ అనంతరెడ్డి రూ.20,000, సోమ అంజిరెడ్డి రూ.10,000, ముద్రబోయిన ఐలయ్య రూ.10,000, పైళ్ల లింగారెడ్డి రూ.10,000, సోమ సుఖేందర్ రెడ్డి రూ.10,000, పైళ్ల వెంకటరెడ్డి రూ.5,000 విరాళాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామదేవతల గుడుల నిర్మాణకమిటీ సభ్యులు ఐతరాజుయాదయ్య, రాధారపుభిక్షపతి, లింగాల రాములు,సామ కొండల్‌రెడ్డి, ఇడుకుళ్ళ భిక్షమయ్య, మిర్యాల రాములు, జనిగ భిక్షం, పుల్లెంల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులకు మంత్రి తుమ్మల ఆశీర్వాదం



నవతెలంగాణ-కోదాడటౌన్

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోదాడ 17వ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు, జ్యోతి దంపతుల ప్రథమ కుమారుడు అఖిల్, నిరుప దంపతులను ఆశీర్వదించారు. కాగా వారి వివాహం ఈనెల 20వ తారీకు రాత్రి 8 గంటలకు కోదాడ పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగింది. కౌన్సిలర్ హనుమంతరావు ఆహ్వానం మేరకు ఆదివారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి నివాసానికి విచ్చేసి నూతన దంపతులు అఖిల్ నిరుపలను అక్షింతలు వేసి ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, బొల్లు రాంబాబు, మల్లికార్జున్, హరిప్రసాద్, దండా వెంకటయ్య శ్రీనివాసరెడ్డి, భూపతిరెడ్డి, అశోక్,రవి పాల్గొన్నారు.

బంగారం చోరీ కేసులో ముగ్గురు రిమాండ్



నవతెలంగాణ-హుజూర్‌నగర్

వివిధ కేసులలో చోరీలకు పాల్పడి పడిన ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీకి చెందిన షేక్ నాగుల మీరా వయసు 23 అదేవిధంగా గోవిందపురం కాలనీకి చెందిన వీసా గోపి తండ్రి వెంకటయ్య వయసు 23 ఖమ్మం మండల పరిధిలోని చింతకాని గ్రామానికి చెందిన ఎస్కే అక్బర్ తండ్రి సైదా బాబు వయసు 24 వీరు తాళాలేసిన ఇళ్లలో చోరీలకు తాళాలు వేసిన ఇళ్లలో చోరీలు చేస్తున్నారు. వీరిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు లక్షల 30 వేల విలువైన బంగారు నగలను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మఠంపల్లి ఎస్సై పి బాబు, హుజూర్నగర్ ఏఎస్ఐ బలరామిరెడ్డి, ఐడి పార్టీ సిబ్బంది నాగరాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా నీటి వ్యాపారం..

- అనుమతుల్లేని వాటర్‌ప్లాంట్ల యాజమాన్యాలపై చర్యలేవి ?
- సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్‌లు
- నీటి రుచి కోసం రసాయనాల ట్రీట్‌మెంట్
- అపరిశుభ్ర వాతావరణంలో వాటర్ ప్లాంట్ల నిర్వహణ
- రక్షణ ప్రమాణాలు పాటించని ప్లాంట్ల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- నిబందనల ప్రకారం క్యాన్లను శుభ్రపర్చడం లేదు
- శుద్ది చేసిన నీటి వివరాలు ఎక్కడ ?



పడకేసిన పర్యవేక్షణ

నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరగడంతో పట్టణాల్లో, గ్రామాల్లో ఇంటింట మినరల్ వాటర్ వినియోగిస్తున్నారు. ఇదే అదునుగా వాడవాడలా పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా అనుమతుల్లేని ప్లాంట్లు వేల సంఖ్యలో పుట్టుకొస్తుండగా వాటిలో పదుల సంఖ్యలో మాత్రమే ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని సమాచారం. పైపులైన్లలో వచ్చే నీళ్లపై ప్రజల్లో నమ్మకం లేకపోవడం వల్ల విరివిగా వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. అయితే చాలా వాటిని అనుమతులు లేకుండానే నిర్వహిస్తు, కనీస నిబంధనలు పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ఆరు మండలాలు కోదాడ రూరల్, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతె, చిలుకూరు, మండలాలలో మొత్తం 119 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒక్క కోదాడ పట్టణంలోనే వందల సంఖ్యలో ఈ వాటర్ ప్లాంట్‌లు ఉన్నాయి. మండలంలో కూడా ప్రతి గ్రామంలో ఒకటి నుండి రెండు వరకు వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశారు. అనుమతులు లేకుండ ప్రమాణాలు పాటించకుండా ప్లాంట్లు నడుపుతున్నారంటే అధికారులు ఏ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారో ఊహించవచ్చు. అలాగే ప్లాంట్లలో అడ్డగోలు ధరలకు నీటిని విక్రయిస్తున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్కో క్యాన్ ధర 20 నుంచి 30 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. 20 లీటర్ల నీటి తయారీకి రూ.2కు మించి ఖర్చు కాదు మార్కెట్లో మాత్రం 20 నుంచి రూ. 30 వరకు అమ్ముతున్నారు. హోండెలివరీకి మరో రూ.5 నుంచి 10 దాకా అదనంగా వసూలు చేస్తున్నారు. ఒక్కో కుటుంబం ప్రతి నెలా నీటిపై రూ.150 నుంచి 400 వరకు ఖర్చు చేస్తుండగా ధరలను తగ్గించేలా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇక బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల కూడళ్లలో బాటిళ్ల రూపంలో ఒక్కో బాటిల్ ను రూ. 25 నుంచి 30 వరకు వసూలు చేస్తున్నారు. కొంత మంది నిర్వాహకులు వివిధ బ్రాండెడ్ కంపెనీల పేర్లకు దగ్గరగా ఉండే పేర్ల లేబుళ్లు అతికించి రూ.30 నుండి 40 వరకు అమ్మకాలు కొనసాగిస్తున్నారు. కూల్ వాటర్ ఇస్తామంటు అందిన కాడికి దోచుకుంటున్నారు ఒక్కొక్క క్యాన్ ధర రూ.50 నుండి 60 వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఏదైనా శుభ కార్యాలకు నేరుగా క్యాన్లను ఏర్పాటు చేస్తు వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నారు. అయితే అధికారులు నీటి నాణ్యత తీరును పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ డివిజన్ లో చూసినను కూలింగ్ వాటర్ వ్యాపారం జోరుగా సాగుతోంది.

నాసిరకపు యంత్రాల వినియోగం..

వాటర్ ప్లాంట్లలో వాడే ఫిల్టర్లు రుచి కోసం వాడే కెమికల్స్ పైనే నీటి స్వచ్ఛత, ఆధారపడి ఉంటుందని, నాసిరకపు పరికరాలు యంత్రాల వల్ల నీళ్లలో నాణ్యత కరువవుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ప్లాంట్ల



పరిసరాల్లో కనీస పరిశుభ్రత ఉండటం లేక నీరు నిల్వ చేసే ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకుండా బాటిళ్లు క్యాన్లను కడగడం లేదు. ఈ పరిస్థితుల్లో విక్రయాలు జరుపుతున్న నీరు తాగితే ఎన్ని రోగాలు వస్తాయో ఊహించుకుంటేనే భయమేస్తుంది. అయినను అధికారులు వాటర్ ప్లాంట్లలో తనిఖీలు చేయడం గాలికి వదిలి నీటి వ్యాపారాలు చేసే వారికి పరోక్షంగా సహకరించడం గమనార్హం. ఇక వేసవి కాలంలో మార్చి నెల నుంచి జూన్ వరకు మినరల్ వాటర్ వ్యాపారం జోరుగా సాగుతుంది. ఒక్కో క్యాన్ రూ.35 నుండి 40 వరకు తీసుకుని ఇంటి వద్దకే వచ్చి ఇచ్చిపోతున్నారు. దీంతో నగరంలో లక్షలాది రూపాయల నీటి దందా నడుస్తున్నట్లు తెలుస్తుండగా ఆశ్చర్యకరమైన విషయం ఏమనగా వేసవిలో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు మున్సిపాలిటీ సరఫరా చేసే నీటితోనే వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. అయినను అక్రమ నీటి దందాపై ప్రశ్నించే అధికారులు కరువయ్యారు. ఆర్వో ప్లాంటు ఏర్పాటుకు తప్పనసరిగా బీ.ఐ.ఎస్ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలి. అలాగే ఆహార తనిఖీ, తూనికలు కొలతల శాఖ నుండి విధిగా అనుమతులు తీసుకోవాలి. పట్టణాల్లో నిర్వహిస్తున్న ప్లాంట్లలో కొన్నింటికి మాత్రమే ఆహార కల్తీ నియంత్రణ శాఖ నుంచి అనుమతులు ఉండగా మిగిలినవన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నవే కావడం గమనార్హం. జిల్లా వ్యాప్తంగా ఎన్ని ఆర్వో ప్లాంట్లు ఉన్నాయో కూడా అధికారుల వద్ద వివరాలు లేకపోవడం గమనార్హం. బోరు వేసేందుకు వాల్టా చట్టం కింద రెవెన్యూ భూగర్భ జలవనరుల శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంది. దీంతో పాటు. నిరభ్యంతర పత్రం కూడా తెచ్చుకోవాలి. అప్పుడే విద్యుత్ కనెక్షన్ ఇస్తారు. కాని వీటన్నిటిని పాటించకుండానే విద్యుత్ శాఖాధికారులు విద్యుత్ సరఫరా ఇస్తున్నారు.

నీటి శుద్ధి పరీక్ష ప్రమాణాలు ఎక్కడ ?

నీటి శుద్ధి కేంద్రాలలో విధిగా మైక్రోబయాలజీ రసాయన ప్రయోగ శాలలుండాలని వీటిలో కెమిస్టులను నియమించుకుని బ్యాచ్లవారీగా నీటి నమూనాలను తీసి పరీక్షించాలని వీటికి సంబంధించి ఫలితాలను రికార్డుల్లో నమోదు చేయాలి ప్రతి 3 నెలలకోసారి గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లో నీటి పరీక్ష నిర్వహించాలి. నీటి సరఫరా రవాణాకు ఉపయోగించే డబ్బాలను ఐదు దశల్లో శుభ్రపరచాలి. నీటిని శుద్ధి చేసిన కంపెనీ తేదీ తదితర వివరాలను డబ్బా పై ముద్రించాలి. అనుతిపొందిన ప్లాంట్లు మాత్రమే ఇవి పాటిస్తున్నాయని ప్రతి బ్యాచ్కు విధిగా పరీక్షలు నిర్వహించి ప్రమాణాల ప్రకారం ఉంటేనే నీటిని క్యాన్లలో నింపాల్సి ఉండగా అసలు పరీక్షలే నిర్వహించడం లేదని సమాచారం. శుద్ధి చేసిన నీటితో ఎలాంటి అనారోగ్యం కలగదని స్థానిక సంస్థలు ధృవపరుస్తు అనుమతి ఇవ్వాలి. శుద్ధ జలం విక్రయించేందుకు విధిగా నీటిని క్యాన్లో నింపేముందు ట్యాంక్ను వేడినీటితో శుభ్రం వేయాలి. సమయంలో సిబ్బంది చేతికి గ్లౌజులు, తలకు రక్షణగా క్యాప్లు తప్పనిసరిగా వేసుకోవాలి. ప్రత్యేకంగా ఏసీ గదిలోనే నీటిని క్యాన్లలో నింపాలి నింపిన వెంటనే క్యాప్తె తేదీని ముద్రించాలని నిపుణులు చెపుతున్నారు. వేడినీటితో ప్రతి రోజు శుభ్రం చేయకుండా ల్యాబ్లలో పరీక్షలు నిర్వహించకుండా నీరు నింపుతున్న సంభందిత అధికారుల్లో చలనం లేదు. ఇక మరికొన్ని ప్రాంతాల్లో పాచిపట్టిన గోడల మధ్య అపరిశుభ్రంగా ఉన్న పరిసరాల్లో నెలలు తరబడి యంత్రాలను శుభ్రం చేయకుండా ఫిల్టర్ వ్యవస్థ పాడైనా పట్టించుకోకుండా పని కానిచేస్తున్నారు. గుర్తింపు పొందడానికి లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని నిబంధనలు పాటించాల్సి వస్తుందని రహస్యంగా వ్యాపారం చేస్తున్నట్టు తెలిసింది. వాటర్ ప్లాంట్ల నాణ్యతా ప్రమాణాలు పాటించడం. లేదని తెలిసినా అధికారులకు ముడుపులు అందడంతో చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడటౌన్



కాలేయ వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా తరచూ పరీక్షలు చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ మట్టా రాకేష్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల కేర్ డయాగ్నస్టిక్ అండ్ స్కాన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత లివర్ క్యాంపు కార్యక్రమంలో వారు పాల్గొని రోగులకు ఉచితంగా ఓపి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపి మందులను అందించారు. సూర్యాపేట జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఈ ఆర్ సి పి సౌకర్యంతో ఎస్వీఆర్ కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గత ఆరు సంవత్సరాలుగా కిడ్నీ వైద్య రంగంలో సేవలందిస్తూ ఇప్పుడు గ్యాస్ట్రో ఎండోస్కోపిక్ వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చామని ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా రోగులకు వైద్య సేవలను అందించారు. ఉచితంగా ఓపి, రూ.5 వేల విలువ చేసే ఫైబ్రో స్కాన్, రక్త పరీక్షలు జరిపి రోగులకు సేవలు అందించినందుకు గాను డాక్టర్ మట్టా రాకేష్ కేర్ డయాగ్నస్టిక్ నిర్వాహకులను పలువురు అభినందించారు.



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని వాటిని సాధించడానికి కృషి చేయాలని సీఐ రఘువీర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం తుంగతుర్తి నియోజకవర్గంలో ఎక్కడా ఎప్పుడు లేని విధంగా రంగ రంగ వైభవంగా వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్థకత ఉంటుందన్నారు. విద్యార్థులు బాగా చదవాలని, తాను కూడా పేద కుటుంబం నుండి వచ్చానని ఇలా చదువుకోవడం వల్లనే నేను ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ గా మీ ముందు నిలబడి మాట్లాడుతున్నానని, చాలా గర్వంగా ఉండన్నారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ బాలరాజు మాట్లాడుతూ సమాజంలో మంచి హోదా గుర్తింపు రావాలంటే చదువే శరణ్యం అని చదువే జీవితానికి మంచి విలువ అని అన్నారు. విద్యార్థి తన జీవితంలో ఒకరి దగ్గరికి వెళ్లి ఆటోగ్రాఫ్ తీసుకోవడం కంటే అతని దగ్గరికి పదిమంది వచ్చి ఆటోగ్రాఫ్ తీసుకునే స్థాయికి ఎదగాలన్నారు.ఆ విధంగా విద్యార్థి తన యొక్క నైపుణ్యాలను పెంచుకోవాలంటే పాఠశాల సమయంలోనే కాకుండా ఇంటి వద్ద తల్లిదండ్రులు విద్యార్థికి సమయం ఇవ్వడం, విద్యార్థికి బోధించడం, విద్యార్థి భుజం తట్టడం, విద్యార్థితో మాట్లాడటం, విద్యార్థిని నమ్మడం లాంటి ఐదు అంశాల పట్ల తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహిస్తే ఖచ్చితంగా విజయం సాధిస్తాడనే విషయాలను తెలిపాడు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రామాంజనేయులు, కార్యదర్శి స్లీవ రాణి, ఏవో సి హెచ్ ఆంటోని జ్యోత్స్న మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు•



శివరాత్రి వేడుకలకు మాజీ మంత్రికి ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి లో నెలకొని ఉన్న చారిత్రక శివాలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలు, శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి దంపతులు హాజరు కావాలని ఆదివారం సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో ఆలయకమిటి చైర్మెన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో రాపర్తి మహేష్ కుమార్, జెర్రిపోతుల బిక్షం, దాసరి శంకర్ తదితరులు ఉన్నారు.



కనకదుర్గమ్మ ఉత్సవాల ముగింపు

నవతెలంగాణ-చిలుకూరు

కనకదుర్గమ్మ దైవ దర్శనాలతో గ్రామం పచ్చంగా ఉండాలని సీపీఐ(ఎం) మండల కార్య దర్శి నాగాటి రాములు అన్నారు. ఆది వారం మండలంలోని బేతవోలు గ్రామంలో కనకదుర్గమ్మ ముగింపు ఉత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయుల కాలం నుండి కనకదుర్గమ్మ జాతర ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు గ్రామంలో జాతర ఆగిన దాఖలా లేవన్నారు. జాతర నిలిచిపోవడంతో దాదాపు పది గ్రామాల ప్రజలు నిరాశకులోనైనారన్నారు గ్రామంలో జరిగిన చిన్న చిన్న అల్లర్లకు ఊరు జాతరకు ఎటువంటి సంబంధం లేదన్నారు రానున్న జాతరలోనైనా ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మాజీ ఎంపీటీసీ బత్తిని అలివేలు వెంకటయ్య, బేతవోలు కార్యదర్శి పిల్లి వీరమల్లు నారసాని వెంకటేశ్వర్లు లింగయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పిల్లలమర్రి శివాలయ అర్చకులు నందీశ్వర్ తొలగింపు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



గత కొంతకాలంగా పిల్లలమర్రి శివాలయం అర్చకులుగా పనిచేసిన నందీశ్వర్‌శర్మ అలియాస్ నందయ్యను తొలగించినట్లు పిల్లలమర్రి శివాలయాల చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు ఆరోపణలతో ఆయనను తొలగించినట్లు చెప్పారు. ఈ విషయమై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు సైతం చేసినట్లు పేర్కొన్నారు. శివాలయాల్లో పూజలు, శివరాత్రి ఉత్సవాలలో దాతల భాగస్వామ్యంకై పూర్తి వివరాలకు చైర్మన్ ఫోన్ నెంబర్ 9182581579 సంప్రదించాలని కోరారు.



విద్యతో పాటు శారీరక దృఢత్వం అవసరం: ఎస్సై

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండల పరిధిలోని నిమ్మికల్ గ్రామంలో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన కరాటే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ హాజరై మాట్లాడుతూ పిల్లలు, యువతీ, యువకులు విద్య తో పాటు శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని దానికి మార్షల్ ఆర్ట్స్ ఉపయోగపడుతుందని తల్లిదండ్రులు పిల్లల్ని ఈ క్రీడల్లో ప్రోత్సహించాలని కోరారు. అనంతరం ఇటీవల గ్రూప్ 4 ఉద్యోగానికి ఎన్నికై సూర్యాపేట మున్సిపాలిటీలో ఉద్యోగి గంపల స్వాతినీ ఎస్ఐ చేతుల మీదుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో, కరాటే మాస్టర్ గాదరి మధు, దండ వెంకటరెడ్డి, గంపల నారాయణ, జాన్, గంపల కరుణాకర్. గరిగంటి రజిత, మక్క అనంత్, పవన్, సునీల్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురంలో శ్రీ అభయాంజనేయ స్వామి 22వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం భక్త జన సమూహంలో కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులు పీటలపై కూర్చొని ఆలయ అర్చకులు శాంతి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి మన్యుసూక్త విధానంతో తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, గణపతి పూజ, హనుమాన్ హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. కాగా వార్షికోత్సవానికి భక్తులు భారీగా హాజరయ్యారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కలిసి ప్రారంభించారు ఈ వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు కుర్రి గోపయ్య, ఉపాధ్యక్షులు మల్లు సైదిరెడ్డి, చిత్తలూరి వెంకటేశ్వర్లు, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి వంగవీటి శ్రీనివాసరావు, గౌరవా అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, చిత్తలూరి శివయ్య, మల్లు నాగిరెడ్డి, వనపర్తి రామయ్య, మల్లు జగన్నాథరెడ్డి స్థానికులు భక్తులు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జానయ్య జీవితం స్ఫూర్తి దాయకం

- నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ఆయన జీవితం
- సంతాప సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

అంజనపల్లి జానయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం పెన్ పహాడ్ మండలం చెట్ల ముకుందాపురం గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అంజనపల్లి జానయ్య సంతాప సభకు ఆయన హాజరై మాట్లాడారు. అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చెట్ల ముకుందాపురం గ్రామంలో సామాన్య వ్యవసాయ కార్మిక కుటుంబంలో పుట్టిన అంజన పల్లి జానయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నేత అని కొనియాడారు.చదువు తక్కువగా ఉన్న పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని పేర్కొన్నారు. ఎన్ని నిర్బంధాలు వచ్చిన, ఆటంకాలు వచ్చిన నికార్సైన కమ్యూనిస్టుగా జీవించారని తెలిపారు. చెట్ల ముకుందాపురం గ్రామంలో శత్రువుల దాడులను ఎదుర్కొని గ్రామంలో ఎర్ర జెండాను నిలబెట్టడంలో అంజన పల్లి కుటుంబం ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. పార్టీలో చీలికలు వచ్చినప్పుడు సైతం సీపీఐ(ఎం) వైపు నిలిచి పార్టీని కంటికి రెప్పలా కాపాడిన త్యాగశీలి అంజన పల్లి జానయ్య అని కొనియాడారు. జానయ్య భార్య పిచ్చమ్మ వ్యవసాయ కార్మిక సంఘంలో, మహిళా సంఘంలో పనిచేశారని పేర్కొన్నారు. అదేవిధంగా చెట్ల ముకుందాపురం గ్రామం నుండి ఒక పర్యాయం ఎంపీటీసీగా, మూడుసార్లు కొక్కిరేణి సొసైటీకి సింగిల్ విండో డైరెక్టర్ గా గెలిచి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిందన్నారు.వారి 8 మంది ఆడపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడంలో అంజన పెళ్లి జానయ్య, పిచ్చమ్మల పాత్ర గొప్పదన్నారు. నీతి, నిజాయితీగా పనిచేస్తూ గ్రామంలో వచ్చిన ప్రజా సమస్యలను నిక్కచ్చిగా మాట్లాడి వాటిని సామరస్యంగా పరిష్కరించడంలో వారి కృషి మరువలేనిదని అన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతానికి నిలబడి కడదాకా కమ్యూనిస్టు యోధుడుగా నిలబడి ఆ గ్రామ ప్రజల మనసులను చూరగొన్న మంచి వ్యక్తిత్వం కలిగిన మహనీయుడు జానయ్య అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. అదేవిధంగా ఎర్ర జెండా వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా కట్టుకున్నాయి. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు,మట్టి పెళ్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వట్టపు సైదులు, మిట్ట గనుకుల ముత్యాలు, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి.రాంబాబు, పార్టీ మండల నాయకులు రణపంగా కృష్ణ, మడ్డి అంజి బాబు, కొండమీది రాములు, గుర్రం గోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, నందిగామ సైదులు, కట్టెల విజయ్ కుమార్, ధనియాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-కోదాడటౌన్



ఆర్యవైశ్యులు సామాజిక సేవా కార్యక్రమాల్లో అగ్ర భాగాన నిలుస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆర్యవైశ్య సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా కార్యవర్గ పదవుల నియామకం కొరకు ఆర్యవైశ్య సంఘం కోదాడ పట్టణ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామ, మండల స్థాయిలో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కొరకు చురుకుగా పని చేసే వారిని జిల్లా కార్యవర్గంలో చోటు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కార్యవర్గాన్ని పూర్తి చేసుకొని త్వరలోనే సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన కమిటీ చేత ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘ అభివృద్ధి జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గంలో ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, సంయుక్త కార్యదర్శి అశోక్, యూత్ అధ్యక్షుడు బొమ్మిడి అశోక్, మాజీ అధ్యక్షుడు అనంత రాములు, మాజీ కార్యదర్శి బండారు రాజా, కుక్కడపు బాబు, సత్యనారాయణ, జగని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | ఫిబ్రవరి 24, 2025 | www.navatelangana.com

నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి నర్సయ్య కుమార్తె శ్రావణి -వెంకటేష్‌ల ఆదివారం అడ్డగూడూరులోని ఎంఆర్‌.గార్డెన్‌లో జరిగిన వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా పవన్‌సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్‌గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ నారగోని



అంజయ్యగౌడ్, పనుమటి అంజ య్య, కప్పలరాజేష్‌గౌడ్, కేసారపు అంజయ్య, డీలర్ వెంకన్న, అల్వాలశంకర్, కంబాల వీరయ్య, కేసారపు రవి, పనుమటి భిక్షం, పనుమటి చంటి ఉన్నారు.

లింగయ్య సేవలు మరువలేనివి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

కురిమిద్ద లింగయ్య సేవలు వెలకట్టలేనివని గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు.ఆదివారం లింగయ్య వర్ధంతి వేడుకల నిర్వహణకు రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కురుమిద్ద శ్రీను,పొట్ట శంకరయ్య పాల్గొన్నారు.



బహిరంగ సభను జయప్రదం చేయండి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మార్చి 1, 2వ తేదీల్లో భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా క్లాసుల సందర్భంగా 1వ తేదీన సాయంత్రం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.ఆదివారం ఆ పార్టీ జిల్లా శిక్షణాతరగతులు, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ పిల్లాయిపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సీపీఐ(ఎం) నాటి నుండి నేటి వరకు రైతు, కార్మిక, వ్యవసాయ, సమస్త వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరము ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నికరంగా పోరాడుతుందన్నారు.పిలాయిపల్లి గ్రామంలో ఆనాడు భూస్వామ్య, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా, రజాకార్లకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, గీసేవారికి చెట్టు కావాలని, వెట్టిచాకిరి పోవాలని బక్కచిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి పోరాడింది ఎర్రజెండేనని తెలిపారు. నేడు పాలకుల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కూడా సిపిఎం అనేక సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. సీపీఐ(ఎం) జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులు పిల్లాయిపల్లిలో నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక సమస్యలపై చర్చించి ప్రజా పోరాటాలను రూపొందించబోతున్నామని తెలిపారు.ప్రధానంగా విద్య వైద్యం, ఉపాధితోపాటు మూసీ ప్రక్షాళన కోసం, గోదావరి జలాల సాధన కోసం, ప్రాజెక్టుల పూర్తి కోసం కూడా ఈ క్లాసులలో చర్చించి పోరాటాలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ క్లాసుల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పాల్గొంటున్నారన్నారు.ఈ సభలో గ్రామప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి భిక్షపతి, గ్రామ నాయకులు అందెల యాదగిరి, పగిళ్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి కాపర్ వైరు ఎత్తుకెళ్లిన దొంగలు

- **వ్యవసాయ క్షేత్రాల వద్ద వరుస దొంగతనాలు**

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని కాటమయ్య నగర్ సమీపంలో, రామసముద్రం ఫీడర్‌పై ఉన్న ఘనగాని మల్లేశం వ్యవసాయ క్షేత్రం వద్ద 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి దొంగలు కాపర్‌వైరును ఎత్తుకెళ్లిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది.ఇటీవల రెండు వారాల కింద రామసముద్రం ఫీడర్‌పై బైపాస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న గాండ్ల చంద్రయ్య వ్యవసాయక్షేత్రం వద్ద సైతం ఇదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి దొంగలు కాపర్ వైర్‌ను ఎత్తుకెళ్లారు.దాదాపు 10 నుండి 20 ఎకరాలలో వరి సాగు పూర్తిగా ఎండిపోయింది. భూమి నేర్రలు బాసింది.రెండు రోజుల కింద రాజపేట మండలం బేగంపేటలో వ్యవసాయ క్షేతాల వద్ద గురువారం రాత్రి రైతుల మోటర్లు పగులగొట్టి కాపర్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. గతంలో ఆలేరు బైపాస్ రోడ్డు పక్కన బహదూర్‌పేటకు చెందిన రైతు మొగిలిమల్లేశం వ్యవసాయక్షేత్రం వద్ద, మోటకొండూరు మండలంలోని పలు గ్రామాలలో దొంగలు ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టి కాపరు వైరు ఎత్తికెళ్ళిన సంఘటనలు ఉన్నాయి.25 కేవీట్రాన్స్‌ఫార్మర్ కింద వరి సాగు చేస్తున్నరైతులు 15 రోజుల క్రితమే మండల విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లుకు, స్థానిక ఎస్సై రజనీకారకు ఫిర్యాదు చేశారు. తిరిగి వారం గడవక ముందే మరో ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి దొంగలు కాపర్ వైర్‌ను ఎత్తుకెళ్లారు.25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కింద ఉన్న రైతు ఘనగాని మల్లేశం ఆదివారం వ్యవసాయక్షేత్రం వద్ద వెళ్లి చూడగా ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి కాపర్‌వైరును ఎత్తుకెళ్లినట్టు గుర్తించాడు.ఈ క్రమంలో ఎస్సై రజినికర్‌కు, విద్యుత్తు ఏఈ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశాడు.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేశం, మొరిగాడి అశోక్, మోరిగాడి అంజయ్య రాణి మాట్లాడుతూ వెంటనే అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని, ,దొంగతనాలు జరగకుండా పోలీసులు గస్తీ ముమ్మారం చేయాలని కోరారు. దొంగలను పట్టుకోవాలని కోరారు.



ఇంద్రపాలనగరంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1994-1995 ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్య నేర్పిన, ప్రస్తుత ఉపాధ్యాయులైన లక్ష్మి నరసింహారావు, పద్మయ్య, చంద్ర శేఖర్‌రెడ్డి, తవుటం భిక్షపతి, కౌసల్య, నరహరి, వెంకయ్య, జనార్దన్, రజాక్, కృష్ణమూర్తిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దొంత వెంకటేష్, సింగనబోయిన రామస్వామి, సబ్బం నరేందర్, పబ్బునారాయణ, రవ్వ వెంకటేశం, సింగరావు నరసింహ, ఎర్వ వీరేశం, కాటేపల్లి అశోక్, ఎర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెచ్చగొట్టడం అన్ని రోజుల్లో నడవదు గుర్తుంచుకో కేసీఆర్

- **టీటీడీపీ రాష్ట్ర నాయకులు రాపోలు నర్సింహ**

నవతెలంగాణ-రామన్నపేట

రెచ్చగొట్టడం అన్ని రోజుల్లో నడవదని గుర్తుంచుకోవాలి.. ఓ కేసీఆర్ సారు ముఖ్యమంత్రి పదవి ఊడగానే ప్రజలతో నాకు ఏమి సంబంధం లేదు అన్నట్లుగా ఉండి 14 నెలల తర్వాత బయటికి వచ్చి విజనరీ లీడర్ నారా చంద్రబాబునాయున్ని కేసీఆర్ విమర్శించడం చేయడం సిగ్గుచేటని తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నా.. లేకున్నా నిత్యం ప్రజల పక్షాన నిలబడే విజనరీ లీడర్ ముందుచూపు ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. విజన్ 20 20 పేరుతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపి ఆర్థికంగా తెలంగాణ రాష్ట్రాన్ని బలోపేతం చేసి ప్రపంచంలో వస్తున్న టెక్నాలజీని ముందు చూపుతో తీసుకువచ్చి లక్షలాదిమంది పిల్లలకు ఉద్యోగా అవకాశాలు కల్పించిన మహా నాయకుడన్నారు.వ దేండ్ల



పాలనలో రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని నాశనం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మరల అధికారం కోసం తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేసి అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్న మీకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు.నీ శకం ముగిసినట్టేన్నారు. మీరు మాత్రం ఢిల్లీలో పార్టీ ఆఫీసు పెట్టొచ్చు..ఆంధ్రాలో పెట్టొచ్చు.. అన్ని రాష్ట్రాల్లో బీఆర్ఎస్ ను విస్తరించొచ్చు. కానీ తెలుగుదేశం తెలంగాణలో ఉండొద్దని అంటావ్ ఇదేమి న్యాయమని ప్రశ్నించారు.ఎవ్వరైనా తప్పులు చేస్తారు తర్వాత సరిదిద్దుకొంటారు... ఇంకా ఇలా మాట్లాడి ఉన్న కొంచెం గౌరవాన్ని కూడా పోగొట్టుకోవొద్దని హితవు పలికారు.

శాంతినికేతన్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మున్సిపల్ పట్టణ కేంద్రంలో శనివారం.శాంతినికేతన్ పాఠశాలలో ఆదివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ముఖ్యమంత్రిగా సాకేత్ నాయుడు విద్యా శాఖ మంత్రిగా సిహెచ్ లాస్య, కలెక్టర్‌గా సాయిప్రణీతి, సబ్ కలెక్టర్‌గా బాలసంతోష్,ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్, డీఈఓగా అక్షయ,ఎంఈఓగా చందు, తహసీల్దార్‌గా అభినయ్ శ్రీ,ప్రిన్సిపాల్‌గా సంజన వ్యవహరించారు.సీఎం, మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలవేశారు.అనంతరం పాఠశాలకు చేరుకొని పాఠశాలలో విద్యాబోధన వివరాలు తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు.బడిలోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని అలరించాయి.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల




తిరుమలరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్.సుధ, కె.లలిత, రవళి, రవళి, సంధ్య, శారద, ,అంకిత, రమ్య అనూష, కేతజ్యోతి, అంబికా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు



నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రతి విద్యార్థిని ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే విధంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి.సతీశ్ తెలిపారు. శనివారం రాత్రి చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురిప్రశ్రీ అలరించాయి. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్‌చార్జిలు ఎం.వెంకట్‌రెడ్డి, ఎన్.రవీందర్‌రెడ్డి, దిల్‌సుఖ్‌నగర్ జోన్ హైస్కూల్ జోనల్ కోఆర్డినేటర్ ఎ.రఘువంశీ, ప్రైమరీ జోనల్ కో ఆర్డినేటర్ కామేశ్వరి, ప్రిన్సిపాల్ శ్వేతబాన్స్, డీన్ దుర్గాప్రసాద్, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ గోపిచంద్, పరమేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో నూతన గౌడ సొసైటీ సంఘాన్ని అబ్కారీ ఇన్‌స్పెక్టర్ దశరథ ఆధ్వర్యంలో పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన గౌడ సంఘం అధ్యక్షులుగా మచ్చ భిక్షపతి, ఉపాధ్యక్షులుగా దుసారి మైసయ, కార్యదర్శి బొజ్జ బలనరసింహ, కోశాధికారి మచ్చ వెంకటనరసయ్య, డైరెక్టర్లు బాబ్బురి రాములు, మచ్చ భిక్షపతి, మచ్చ బాలయ్య, మచ్చ భాస్కర్, రాంపల్లి భాస్కర్‌లను ఎన్నుకున్నారు.



కొనసాగుతున్న స్వర్ణగిరి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

స్వర్ణగిరి బ్రహ్మోత్సవాల్లో సందర్భంగాఉదయం యాగశాల ప్రవేశం, తదుపరి అగ్ని మథనం, అగ్ని ప్రజ్వలన కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. యాగశాలలో మూర్తి కుంభ మండల అగ్ని స్థాపనాది పాంచరాత్ర ఆగమోక్త పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దివ్యదేశ బహుమానం సమర్పణలో భాగంగా మొదటిరోజు నేడు మొట్టమొదటి దివ్యదేశం తమిళనాడులోని శ్రీ రంగం దివ్య దేశం నుండి ఆలయ ప్రథమ ఆచార్య పురుషులు శ్రీ పరశరలక్ష్మి నృసింహభట్టర్ స్వామి వారు శ్రీ రంగనాథ స్వామి వారి శేష వస్త్రం, మాల, అభయహస్తం తీసుకొని వచ్చి స్వర్ణగిరి దేవస్థానం వ్యవస్థపాక ధర్మకర్త శ్రీ మానేపల్లి రామారావు దంపతులకు మానేపల్లి మురళీకృష్ణ దంపతులకు అందచేశారు.

జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జగదేపూర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన జెండాను రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ ఆవిష్కరించి మాట్లాడారు. గడిచిన 14 నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సబ్సిడీ గ్యాస్ 200 యూనిట్లు ఉచిత కరెంటు రుణమాఫీ ఏకకాలంలో రూ.2 లక్షలు అలాగే గడిచిన సంవత్సరంలో 50వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు.అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతున్నారు.స్థానిక సంస్థల్లో గెలుపు కోసం కృషి చేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థల చైర్మెన్ అవేస్ చిస్తీ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజు, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి తయర్, పట్టణ ఇంచార్జ్ సోమర్ రవీందర్‌రెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షులు సప్పిడి శిరీష, సామల రవీందర్, పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి కరీం, ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.



కొన్నిచోట్ల వెలగవు... వెలిగే చోట్ల 24 గంటలు వెలుగులే

- **అంతా అలసత్వమే... పట్టించుకునే దిక్కే లేదు..**
- **నిరంతరం వీధి దీపాల వెలుగులే**

నవతెలంగాణ-రామన్నపేట

కొన్ని చెప్పడానికి విచిత్రంగా ఉంటాయి.. వినడానికి ఆశ్చర్యంగా ఉంటాయి... చూస్తే విడ్డూరంగా ఉంటుంది... అదేంటని ప్రశ్నిస్తే ఆగ్రహంగా ఉంటుంది. ఇలా అని చెపితే ఒక తంట చెప్పకపోతే మరో తంట. ఇది లోకం తీరు... రామన్నపేట పట్టణంలో 14 వార్డులు ఉన్నాయి. సుమారు పదివేలకు పైగా జనాభా ఉంది. 900 నుంచి 1000 వరకు వీధిలైట్లు ఉన్న విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. ఇవి



గ్రామపంచాయతీ పరిధిలో ఉండగా వీటిని చూడడానికి ఇద్దరు ఎలక్ట్రీషియన్లు ఉన్నారు. అంత బాగానే ఉంది. కానీ రామన్నపేట



పట్టణంలోని మైనార్టీ కాలనీ, వంజరివాడ, పెరిక వాడ, బీసీ కాలనీ మరికొన్ని వార్డుల్లో విద్యుత్తు లైట్లు 24 గంటలు వెలుగుతూనే ఉన్నాయి. మరి కొన్ని వార్డుల్లో అసలు విద్యుత్ దీపాలే వెలగడం లేదన్నది జగమెరిగిన సత్యం. లక్షలాది యూనిట్ల విద్యుత్తు వృథా అవుతూ ప్రజాధనం వృథా అవుతున్న బాధ్యత ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా అని చెప్పిన పట్టించుకునే వారే లేరన్నది ప్రజల ఆరోపణలు. ఏవైనా రిపేర్లు ఉంటే యుద్ధప్రాతిపాదికన బాగుచేసి నిరంతరం వెలుగుతున్న విద్యుత్తులైట్లను పగలు వెలగకుండా రాత్రి వెలిగేటట్లు చేయాలని, అసలు వీధిలైట్లే లేని చోట్ల వీధిలైట్లు వేసి వెలిగించాలని, విద్యుత్ వృథాను అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



విద్యుత్ వృథా కాకుండా చూడాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు

నిరంతరం వీధిలైట్లు వెలగడం వల్ల విలువైన విద్యుత్ తో పాటు లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతుంది. కొన్ని వార్డుల్లో వీధిదీపాలు నిరంతరం వెలుగుతుండగా మరికొన్ని వార్డుల్లో చిమ్మచీకట్లు రాజమల్లుతున్నాయి.అనేకసార్లు అధికారులకు ఈ విషయాన్ని విన్నవించుకున్నా పట్టించుకోవడం మానేశారు. ఇప్పటికైనా అధికారులు సత్వరమే స్పందించి, ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలి.వార్డుల్లో వీధిదీపాలు బిగించి వీధుల్లో వెలుగులు నింపాలి.

నవతెలంగాణ

నమ్మకమైన తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

సోమవారం | ఫిబ్రవరి 24, 2025 | www.navatelangana.com

వెన్‌కాబ్ చికెన్‌మేళా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆదివారం పట్టణకేంద్రంలో వెన్‌కాబ్ చికెన్ వారి ఆధ్వర్యంలో ఉచిత చికెన్ అండ్ ఎగ్ పంపిణీ మేళా కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక మంలో మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్యయాదవ్, మాజీ 13వ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్‌యాదవ్, రైతు చికెన్ సెంటర్ నిర్వాహకులు యాల్ల వెంకన్నయాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేడబోయిన నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



వివాహ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన మేక నర్సిరెడ్డి కూతురు మేకసారిక వివాహ మహోత్స వానికి ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను శు భాకాంక్షలు తెలిపి ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు బత్తుల ఉశయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, జెర్రిపోతుల భరత్,ప్రజ్ఞాపురం సత్యనారాయణ, దాసరి శివ ,నర్సిరెడ్డి, బంధుమిత్రులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో చికెన్ మేళా

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డు వద్ద చికెన్, ఎగ్‌మేళా నిర్వహించారు. వెంకాబ్, స్థానిక పౌల్ట్రీ ట్రేడర్స్ ఆధ్వర్యంలో చికెన్ మేళా నిర్వహించగా భారీగా ప్రజలు హాజరయ్యారు. దాదాపు 500 కిలోల ఉడికించిన చికెన్, ఉడకబెట్టిన 3000 గుడ్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ కేవలం పక్షులకు మాత్రమే వస్తుందని మనుషులకు రాదని తెలిపారు. 70 డిగ్రీల సెంటిగ్రేట్ దాటిన చికెన్ తింటే వ్యాధులు సోకవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెన్‌కాబ్ సంస్థ తెలంగాణ ఇన్‌చార్జి సెంథిల్ కుమార్, స్థానిక ఫౌల్ట్రీ ట్రేడర్స్ యజమానులు గంగిడి ఆనంద్‌రెడ్డి, ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని అరూరులో ఇటీవల దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయసముదాయంలో శ్రీగణపతి, సుబ్రహ్మణ్య, నవగ్రహ, శివలింగ, నందివాహన సహిత, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అంతకుముందు నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలను వేదపండితులు వందలాది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ చిట్టెడి జయమ్మ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ భూక్యా భీమానాయక్, చిట్టెడి వెంకట్రాంరెడ్డి, బండిరవి, బండారు నర్సింహారెడ్డి, దేవాలయ కమిటీసభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలియాభేగంపై దాడి చేసి చంపేసిన నిందితులను శిక్షించాలి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా అనంతారం గ్రామంలో ఈనెల 11న ఆలియాభేగంపై దాడి చేసి చంపేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి అని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని బహదూర్పురా గ్రౌండ్‌లో ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రజుద్దీన్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. 15 ఏండ్ల మైనర్ బాలికపై ఇద్దరు వ్యక్తులు దాడి చేసి చంపడం, ఆ అమ్మాయి తండ్రి మహమ్మద్ ఇస్మాయిల్‌పై దాడి చేయడం అమానవీయమైన చర్య అని, దీనిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ చిన్న చిటిక గొడవలను హిందూ ముస్లిం గొడవగా రంగు పెట్టి మతోన్మాదశక్తులు సమాజాన్ని కాలుష్య



పరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది భారతదేశాన్ని ఔన్నత్యానికే ప్రమాదమన్నారు. ఈ దేశం లౌకిక ప్రజాస్వామ్య దేశంగా ఏర్పాటైందని, ఎప్పటికీ లౌకిక దేశంగానే ఉండాలని తెలిపారు.ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివ మాట్లాడుతూ హత్యకు గురైన ఆలియాబేగం కుటుంబానికి పూర్తిగా న్యాయం దక్కేవరకు ఈ పోరాట ఆగదని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబానికి ఆదుకోవాలని, ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్, సీపీఐ(ఎం), ఎంఐఎం, ఎంఎఫ్‌టీయూ ఆర్గనైజేషన్ ఆర్గనైజేషన్ జమ్మిఅతుల్యాస్, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్, ముస్లిం ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, ముస్లిం ఇంటలిక్యుల్స్ అసోసియేషన్‌లకు సంబంధించిన ముఖ్య నాయకులు హాజరై తమ సలహాలు, సూచనలు, భవిష్యత్ కార్యాచరణ గురించి మాట్లాడారు.



పల్లెపల్లెకు వైద్యం 117 వ క్యాంప్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో పల్లె పల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా ఆదివారం 117వ క్యాంపును ఏర్పాటు చేసినట్లు శ్రీ ఆర్‌కె హాస్పిటల్ అధినేత సిహెచ్ రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆరోగ్యం విషయంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించారు.ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. ఈ కార్యక్రమంలో 150 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోదా సంపత్‌కుమార్, ఆర్‌కె హాస్పిటల్ వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 25వ తేదీన వలిగొండ మండలకేంద్రంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి పార్టీ సభ్యులు హాజరై జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఎక్బాల్ కోరారు.మండలకేంద్రంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొరిగాడి రమేష్, ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు,బొప్పిడి యాదగిరి, భువనగిరి గణేష్,, కాసులనరేష్,వడ్డేమాన్ విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

చనిపోయిన బాయిలర్ కోళ్ల పారవేత

కోళ్ల ఫామ్ యాజమాన్యాల బాధ్యతారహిత్యానికి చిహ్నం

నవతెలంగాణ-రామన్నపేట

బర్డ్ ఫ్లూ ప్రబలుతూ కోళ్లఫామ్ తీవ్ర నష్టాల పాలవుతున్న వేళ, మాంసంప్రియులు ఆందోళన చెందుతున్న ఈ తరుణంలో కోళ్ల ఫారాల యజమాన్యాలు, నిర్వాహకులు చనిపోయిన కోళ్లను ఎక్కడపడితే అక్కడ పారవేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. మండలకేంద్రంలోని దుబ్బాకరోడ్డులో వంకబాయన్న దేవాలయం సమీపంలో చనిపోయిన బాయిలర్ కోళ్లను పారవేసిన దృశ్యం కనిపించింది.చనిపోయిన కోళ్లను గోతి తీసి పాతిపెట్టాల్సిన విషయాన్ని మర్చిపోయి. బాధ్యతారహితంగా వ్యవహరించడం బాధాకరం. బర్డ్ ఫ్లూ ప్రబలుతున్న ఈ సమయంలో ప్రభుత్వాలు అప్రమత్తంగా వ్యవహరిస్తుండగా కోళ్ల ఫామ్ నిర్వాహకులు ఇలా బాధ్యతారహితంగా వ్యవహరించడం ఏంటని విమర్శిస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా కోళ్ల ఫామ్ నిర్వాహకులు గోతి తీసి పాతిపెట్టాలని ప్రజలు



కోరుతున్నారు.

సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి



● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసచారి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. శ్రీనివాసచారి కోరారు.ఆదివారం మండలంలోని వావిళ్ళపల్లి గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం కుక్కల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో శ్రీనివాసచారి మాట్లాడారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరవుతారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ,శాఖ కార్యదర్శి కుక్కల అంజయ్య,కోలా పుల్లయ్య,పొదిలి నరసింహ,చింతకాయల లింగస్వామి,చింతకాయల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలు గ్రామీణ ప్రాంతాలలో వైద్యం చేయొద్దనడం సమంజసం కాదు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఆర్‌ఎంపీలు గ్రామీణప్రాంతాల్లో వైద్యం చేయొద్దనడం సమంజసం కాదని సుశీత గ్రామీణ వైద్యుల సంఘం నల్లగొండ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి అన్నారు. నల్గొండ పట్టణంలో బైపాస్ అద్దంకి రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.గ్రామీణప్రాంతాలలో, గూడెలలో, తండాలలో మారుమూల ప్రాంతానికి వెళ్లి ఆర్‌ఎంపీలుగా వైద్యం అందిస్తామన్నారు.వారికి ఆరోగ్య సలహాలు అందిస్తామన్నారు.అలాంటి తమను ఐఎంఏ, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వారు ఆర్‌ఎంపీలు వైద్యం చేయొద్దనడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రజాసేవ చేయడంలో ముందుంటామని, ఎంతో మంది ప్రాణాలను కాపాడామని, భవిష్యత్తులో కాపాడుతామని రాత్రనకా పగలనకా వారు చికిత్స మేరకు ఎప్పుడంటే అప్పుడు వారి గడపని తడతామన్నారు. అలాంటి మమ్ములను వైద్యం చేయొద్దనడం సరికాదన్నారు.జీఓ 428ను కొనసాగి ంచాలని, గత ప్రభుత్వాలు ఆర్ఎంపీలుగా శిక్షణ ఇచ్చారని ధ్రువీకరణ పత్రాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో



హనుమంతరావు, బ్రహ్మాచారి, లింగరాజుగౌడ్, నసిరుద్దీన్,యాదగిరి, మునీర్, ఆర్‌ఎంపీలు పాల్గొన్నారు.

ఎండుతున్న పంట పొలాలు

ఆందోళన చెందుతున్న రైతులు

రెండు నెలల కింద పొలాలకు నీరందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈ సంవత్సరం సరి అయిన వర్షాలు కురవకపోవడం, భూగర్భ జలాల నీటి మొత్తం పడిపోవడంతో బోరు బావులు వట్టిపోయి, రైతుల పొలాలు ఎండుతున్నాయి. కాగా కాలేశ్వరం నీళ్లు వస్తే తమ పొలాలు ఎండవని ఎమ్మెల్యేకు మొర పెట్టుకోగా, ఎమ్మెల్యే రెండు నెలల కింద కొబ్బరికాయ కొట్టి ఈ ప్రాంతానికి నీరందిస్తానని తెలిపారు. రెండు నెలలు గడుస్తున్నా నీరు అందకపోవడం, వేసవికాలం కావడంతో పోలాలు ఎండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి వెంటనే కాలేశ్వరం జలాలు వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారు. ఒక రైతు మన్నె వారి పంపు గ్రామంలో మోరి నీళ్లతో పొలానికి నీరు పెడుతున్న రైతు పొలం ఎండిపోయే పరిస్థితి నెలకొంది. కాలేశ్వరం నీళ్ళు అందిస్తామని ఎమ్మెల్యే చెప్పిన సందర్భంలో కాలేశ్వరం నుంచి వచ్చే నీరుతో భువనగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు. భువనగిరి నియోజకవర్గంలో వడపర్తి చెక్ డాం దగ్గర కుంకుమ పసుపుతో పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టిన ఎమ్మెల్యే ని చూసి మురిసిపోయిన భువనగిరి నియోజకవర్గ రైతులు, రెండు నెలలు కావస్తున్న



సుక్క నీరు లేక ఎడారిగా మారిన భువనగిరి మండల పంట పొలాలు, వడపర్తి, హనుమాపురం, మన్నెవారి పంపు, తాజ్పూర్, గూడూరు రైతుల పంట పొలాలు సగానికి పైగా ఎండిపోయి, రైతులు నష్టపోతున్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL JMFC,R.R DISTRICT :: AT : HAYATHNAGAR

O.S.NO. 329 OF 2024

BETWEEN:

G.RAMASWAMY(DIED AS PER LRS) & ANOTHER ...PLAINTIFF

AND

M.SUDHEER KUMAR ...DEFENDANT

To,

Sri. Maragoni Sudeer Kumar S/o Marangoni Chinna Narsimha Aged about:30 Years, Occ: Agriculture R/o H.No. 5-144, Ashapuri Colony, Vattipalle Village, Marriguda Mandal,Nalgonda District -508245 ...Defendant

NOTICE

Whereas the above named plaintiff have filed above suit for Recovery against the Defendant(you) vide OS No.329/2024 and the matter is posted for your Appearance either in person are through on advocate duly instructed by you, before this Hon'ble Addl Junior Civil Judge Cum VII Addl JMFC, RR Dist at Hayathnagar on **11.03.2025** at 10.30 AM, failing which the matter will be decided on merits in ex-parte or as per Law. Hence this Notice.

// BY ORDER OF THE COURT //

M/S A. RACHIREDDY ADVOCATES

H.NO.5-73/AP/8/A/1, APPLE AVENUE COLONY, INJAPUR, TURKAYAMJAL,R.R DIST, MOBILE NO. 98480621 6301418169



రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు, అన్నపూర్ణ అన్న సత్రం వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు, వాసవి ఉపాసకుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రుద్ర యాగం, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కల్యాణం, సత్యనారాయణ వ్రతం , సామూహిక కుంకుమార్చన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు.ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , సెన్సార్ బోర్డు డైరెక్టర్ ఉపేందర్, వైశ్య నాయకురాలు, కటకం శ్రీనివాస్, ఉప్పల శ్రీధర్, రాజ్యలక్ష్మి వివిధ పార్టీల నాయకులు ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జూలూరి కుమార స్వామి,సినీ నిర్మాత సామా శ్రీధర్ కుటుంబ సభ్యులు, సహ నిర్మాత గౌరి శెట్టి శ్రీనివాస్ దంపతులు, చకిలం రమేష్ దంపతులు, బిజ్జాల విశ్వనాథం దంపతులు, కాశీయాత్ర గౌరీశెట్టి ఆంజ నేయులు కుటుంబ సభ్యులు , ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గజ్వేల్ వాస్తవ్యులు చందా శ్రీనివాస్ దంపతులు, గజ్వేల్ ఆర్యవైశ్య నాయ కులు నేతి శ్రీనివాస్, కొమురవెల్లి శంకరయ్య గుప్తా, గండె సంతోష్ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని విస్తృతంగా ప్రజలోకి తీసుకొని పోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎగ్గిడి మల్లయ్య మండల కేంద్రంలో ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందేటట్లు ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలను విడుతాల వారీగా లబ్దిదారులకు అందజేస్తోందని,రైతు భరోసా,రైతుబీమా, ఆత్మీయభరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి,రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్,రూ.500 కే గ్యాస్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,తో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని చెప్పారు.గ్రామాల్లో జరగబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నియమించిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాలన్నారు.

నన్ను తొలగించే అధికారం మండల పార్టీకి లేదు

నవతెలంగాణ-మోటకొండూరు

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా కొనసాగుతున్న తనను సస్పెండ్ చేసే అధికారం మండల అధ్యక్షునికి లేదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అనంతుల నవీన్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.తమ కుటుంబం 40 ఏండ్లుగా నిర్విరామంగా పార్టీ కోసం కృషి చేస్తుందన్నారు.తనకు కనీసం నోటీస్ ఇవ్వలేదన్నారు. మండల అధ్యక్షుడు సస్పెండ్ చేస్తున్నానని, ప్రకటించారని, తనను తొలగించే అధికారం పీసీసీ ఆదేశాలు వస్తే తప్ప మండలపార్టీకి లేదన్నారు. ఎమ్మెల్యే గెలుపు కోసం పని చేస్తే కేవలం కొంత మంది వ్యక్తుల కోసం పార్టీని నష్టపెట్టకూడదన్నారు. ఇకనైనా డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి పార్టీని గాడిలో పెట్టేందుకు చొరవ తీసుకొని సమన్వయపర్చాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్ళమూడి రమేష్ బాబు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక, సూర్యాపేట సైన్స్ ఫోరం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ఆయన మాట్లాడారు. జిల్లా నలుమూలల నుండి ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలల లోని ఆరు నుండి పదవ తరగతులకు చెందిన 562 మంది విద్యార్థులు ఈ టెస్ట్ కు హాజరైనరని తెలిపారు. హైదరాబాదు నుండి విచ్చేసిన ఎగ్జిబిషన్ సొసైటీ మెంబర్ తాటి చంద్రశేఖర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు నిర్వహించిన సైన్స్ షో విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జీవ పరిణామ సిద్ధాంతం అవశ్యకతను జెవివి రాష్ట్ర బాధ్యులు పి.వి దుర్గాప్రసాద్ వివరించారు.తరగతి వారీగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ఫిబ్రవరి 28వ తేదీ నిర్వహించే నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్ లో అందజేయున్నట్లు ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు షేక్ జాఫర్, సీనియర్ నాయకులు వల్లపట్ల దయానంద్, తల్లాడ రామచంద్రయ్య, మారం నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దేవరశెట్టి నాగరాజు, సునీత, అంకెల మామయ్య చంద్రయ్య, సురేష్ కుమార్, కృష్ణయ్య, క్రాంతి కుమార్ మురళీకృష్ణ, మోడల్ స్కూల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-చండూరు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచుగట్ల సంపతి అన్నారు. ఆదివారం ఆయన పనులను పరిశీలించి మాట్లాడారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిధులచే 165 మీటర్లు రూ.5 లక్షలవ్యయంతో గట్టుప్పల్ మండలంలోని నామాపురం గ్రామంలో సీసీరోడ్డు పనులు రెండు రోజులుగా శర వేగంగా జరుగు తున్నాయన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ ప్రాంతము అభివృద్ధి జరగలేదన్నారు.ఈ విషయం కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే సీసీరోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాధి కారులను ఆదేశిం చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భీమనపల్లి రాములు, సురిగి యాదయ్య, చెనగోని యాదయ్య, జాజుల యాదయ్య భీమనపల్లి రాములు, మాజీ ఎంపీటీసీ పాల్గొన్నారు.





మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ శ్రీశైలంగౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని భవానీనగర్ కాలనీ ప్రజలు ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్‌ను స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఆవరణలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. భవానీనగర్‌లోని సమస్యలను శ్రీశైలంగౌడ్ ఎప్పటికప్పుడు పరిష్కరించారని పేర్కొన్నారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, వీధిదీపాలు తదితర సమస్యలు పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. 19వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నెమోని గోవిందరాజు, పాండు, మామిడి రాములుగౌడ్, అన్నెమోని సురేశ్, శివాజీ, మొగుదాల రాకేశ్, యాట సంతోశ్, మామిడి శివకుమార్, మురళి, గడ్డం రఘుపతి, ఎమ్‌డి.గఫార్, వర్కాల రోషిత్, శివకుమార్, అజయ్, సాయి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | ఫిబ్రవరి 24, 2025 | www.navatelangana.com

చేనేత కార్మికునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చండూరు



గట్టుప్పల మండలకేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు బొల్లం రామచంద్రానికి రెండు కిడ్నీలు చెడిపోయి డయాలసిస్ చేయించుకుంటూ.. అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కుటుంబపోషణకు భారంగా మారాడు. అతని ఆరోగ్యస్థితిని గమనించిన బీజేపీ నాయకులు రూ.25000 సేకరించి ఆదివారం రామచంద్రంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు రాపోలుగోపినాథ్, సూరేపల్లి సత్తయ్య, కొంగరిపాండు, కొంగరి నరహరి, పగిళ్ళ శంకర్,గుర్రం ప్రదీప్‌కుమార్, మండల శ్రవణ్, సింగం భాస్కర్, మెట్టు లక్ష్మణ్, సూరేపల్లి శ్రీనివాస్, సూరేపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్



ఎస్ఆర్ఎఫ్ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండ్ సైన్స్ ఒలంపియాడ్‌లో న్యూ విజన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆపాఠశాల ప్రిన్సిపాల్ బి. అశోక్‌కుమార్ తెలిపారు. పాఠశాలకు చెందిన జి.వేదితారెడ్డి రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు, పి.రాజ్‌కుమార్ 4 వ ర్యాంకు, ఎం. వర్షిక జిల్లా స్థాయి రెండవ ర్యాంకు, సిహెచ్. చంద్రశ్రీ నందన్ మూడవ ర్యాంకు, ఎం. సుశ్రుత మూడవ ర్యాంకు సాధించారని తెలిపారు. అదేవిధంగా టీ. భవ్యశ్రీ, ఎస్. శ్రేయస్ రాజ్, పి. రాజ్ కుమార్, ఎస్. సాయి శ్రీజ, ఎం. అశ్విత, ఎం సూర్యతేజ, జి. దీక్షిత, సిహెచ్. రుద్రవేణి, బి. ప్రవళిక, ఏ. జస్వంత్ జిల్లా స్థాయి కన్సోలేషన్ అవార్డులకు ఎంపికైన తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్..

చికెన్ సేల్స్ ఢమాల్..!

- ఇబ్బందుల్లో సెంటర్ నిర్వాహకులు
- అమ్మకాలు తగ్గినా..తగ్గని చికెన్ ధర
- తినేందుకు ముందుకు రాని ప్రజలు
- ఆదివారమైనా చికెను దూరందూరం

నవతెలంగాణ-చండూరు

బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ మండల వ్యాప్తంగా చికెన్ అమ్మకాలు భారీగా తగ్గాయి. చికెన్ సెంటర్లు గిరాకీ లేక వెలవెలబోతున్నాయి. కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాపిస్తోందని, చికెన్ తినొద్దని ఇటీవల ప్రభుత్వం నుంచి ప్రకటన రావడంతో కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఆంధ్రప్రదేశ్తో పాటు, కొన్ని జిల్లాలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కావడంతో మండలంలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కువగా ఉడికించిన చికెన్ తింటే వైరస్ ఉండదని అధికారులు చెబుతున్నా వైరస్ వ్యాపిస్తోందని సోషల్ మీడియాలో ఎక్కువ వైరల్ కావడంతో ప్రజలెవరూ ముందుకు రావడం లేదు. మరోవైపు చికెన్ అమ్మకాలు పడిపోయినా రేటు మాత్రం తగ్గడం లేదు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతి చికెన్ సెంటర్‌లో సగానికి పైగా విక్రయాలు తగ్గిపోయాయి.



అసలే పెండ్లిండ్ల సీజన్..

ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం మంచి రోజులు కావడంతో రెండునెలల పాటు శుభకార్యాలు అధికంగా ఉన్నాయి. శుభకార్యాల్లో చికెన్ తప్పనిసరి. ఈ క్రమంలో బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్ వివాహాల్లో చికెన్ వడ్డించాలా..? వద్ద సంశయంలో ప్రజలు ఉన్నారు. చాలా మంది చికెన్ తినాలంటే జంకుతుండటంతో మటన్, ఫిష్, ఎగ్స్ పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. చికెను కొంత తక్కువధర ఉండడంతో చాలామంది దీనివైపే దృష్టి సారిస్తుంటారు. ప్రభుత్వ హాస్టళ్లు, వైద్య కళాశాల హాస్టళ్లలో చికెన్ నిలిపి వేస్తున్నారు. మటన్, చేపలకు రేటు ఎక్కువగా ఉండడంతో అది కూడా పెట్టలేని పరిస్థితి నెలకొంది.

తగ్గని రేటు..

చికెన్ విక్రయాలు పడిపోయినా ధరలు మాత్రం తగ్గడం లేదు. చికెన్ రేటు కిలోకు రూ.200కిలో పలుకుతోంది. మరికొందరు కిలోకు రూ.180 నుంచి రూ.160 వరకు విక్రయిస్తున్నారు. మరిన్ని రోజులు బర్డఫూ ఎఫెక్ట్ ఉండే అవకాశం ఉండటంతో చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చికెన్



కాకుండా గుడ్ల విక్రయాలు కూడా సగానికి పడిపోయినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. మండలంలో ఇప్పటి వరకు ఎక్కడ బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ అధికారులు పేర్కొంటున్నా ప్రజల్లో మాత్రం భయాందోళనలు నెలకొన్నాయి.ఒకవైపు పశువైద్యాధికారులు పౌల్ట్రీలపై దృష్టి పెట్టామని, అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంటున్నారు. కానీ ప్రజల్లో మాత్రం భయాందోళనలు పోవడం లేదు. దుకాణాల అద్దె, వర్కర్స్కు జీతాలు, విద్యుత్ బిల్స్, కోళ్ల క్రయవిక్రయాల్లో పెట్టిన పెట్టుబడి రాక ఇబ్బందులకు గురవుతున్నారు. మళ్లీ ఎప్పుడు పుంజుకుంటాయో తెలియని పరిస్థితి నెల కొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కంపెనీల వద్ద కోళ్లను కొనుగోలు చేయకుండా ఉన్న కోళ్లను విక్రయించేలా చికెన్ సెంటర్ల నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ కంపెనీల వద్ద నుంచి కోళ్లను కొనుగోలు చేసినా సేల్స్ లేకపోవడంతో అధిక నష్టం వచ్చే అవకాశం ఉండటంతో చికెన్ సెంటర్ల నిర్వాహకులు భయాందోళన చెందుతున్నారు.

గిరాకీ తగ్గింది: ఫ్రెష్ చికెన్ సెంటర్ నిర్వాకుడు కొండమీది నాగరాజు.. చండూరు



ప్రస్తుతం బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ విక్రయాలు తక్కువగా ఉన్నాయి. ఈ ఆదివారం అంతంత మాత్రంగానే గిరాకీ కొనసాగింది. రోజు ఇలా ఉంటే తమకు నష్టం వచ్చే విధంగా ఉంటుంది. దుకాణం అదే కట్టడం కూడా భారంగా మారుతుంది.

అప్రమత్తంగా ఉండాలి: పశు వైద్యశాల ఉప సంచాలకులు మల్లేశ్వరరావు (చండూరు)

బర్డ్ ఫ్లూ పెరుగుతున్న తరుణంలో పలు పౌల్ట్రీల్లోని యజమానులు అప్రమత్తంగా ఉండాలి. మండలంలో కోళ్ళ మృత్యువాత పడినట్లు అయితే దూర ప్రాంతాలకు వెళ్లి లోతుగా గోతులు తీసి అందులో పడవేయాలి. కోళ్లు మృత్యువాత పడినట్లు అయితే తమకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. బర్డ్స్ ఫ్లూ వ్యాధులు సోకుతున్న తరుణంలో మాంసం తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల సరిహద్దులను కట్టుదిట్టం చేసింది. తగిన సూచనలు సలహాలు పాటించాలి.



విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- మంత్రి తుమ్మలకు వినతి

నవతెలంగాణ-కోదాడటౌన్

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కోదాడకు వచ్చిన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పెండింగ్లో ఉన్న డిఏలు, పిఆర్సి, ఆరోగ్య భద్రత పథకం అమలు చేయాలని, విశ్రాంత ఉద్యోగుల సంఘం కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని వారి దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా మార్చ్ లో రాష్ట్రస్థాయిలో నిర్వహించే పెన్షనర్ల క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు రావాల్సిందిగా కోరినారు. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి తుమ్మల వీలైనంత తొందరలో పెన్షనర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు. రాంబాబు,కోదాడ అధ్యక్షులు వేనేపల్లి. శ్రీనివాసరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన చిట్యాల మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండలం చౌటబావి గ్రామానికి చెందిన సోమ కిషన్‌రెడ్డి-సైదమ్మ కుమారుడు (మునింధర్‌రెడ్డి- అంజలి) వివాహ మహోత్సవ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీవైస్ చైర్మెన్ ఐతరాజు యాదయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లెంలఅచ్చాలు, మండల మాజీ అధ్యక్షులు సట్టు సత్తయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెర్రిపోతుల భరత్ ,పుల్లెంల ముత్తయ్య, మామిడి సుధాకర్‌రెడ్డి, బాణాల భాస్కర్‌రెడ్డి, గంధం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాబన్ సాహెబ్ గూడెంలో బోనాల పండుగ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం పరిధిలోని బాబన్‌సాహెబ్ గూడెంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఈ ఉత్సవాలలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, చింతల శ్రీనివాస్ యాదవ్, చల్లోజు శ్రీనివాస్,వంటెపాక శ్రీను, వంటేపాక వెంకన్న, తాడూరు లక్ష్మయ్య తాడూరు రాకేష్, తండు నాగరాజు, చెవుగోని రాములు, వంటేపాక జీవన్, భూపతి వెంకట్ నారాయణ, గద్దపాటి విజయ్, శ్రవణ్, పందిరి సతీష్, చనగోని రాజశేఖర్‌గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని నీమానాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని ఊరబావితండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు రమావత్ ముని నాయక్ కుమారుడు రమేష్ నాయక్ రిసెప్షన్‌కి ఆదివారం నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జటావత్ రవి నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రమావత్ శ్రీకర్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్,ఏఎంసీ మాజీ డైరెక్టర్ లక్ష్మణ్,గ్రామ శాఖ అధ్యక్షులు హరి నాయక్, నక్క ముత్యాలు,గారు, మహిళా నాయకురాలు శ్రీదేవి, యువ నాయకులు ప్రసాద్‌నాయక్, ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

రోడ్డు కూడళ్ల వద్ద ఆగి పనుల పరిశీలన

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చండూరు



చండూరు మున్సిపాలిటీలో నిర్మిస్తున్న రోడ్డు వెడల్పు పనులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు. రోడ్డు వెడల్ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను షిఫ్ట్ చేసి త్వరితగతన పనులను పూర్తి చేయాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని చండూరు పట్టణ ప్రధాన రహదారి కి వివిధ గ్రామాల నుండి కనెక్ట్ అయ్యే రోడ్లను చండూరు మున్సిపాలిటీ పరిధి వరకు 60 ఫీట్లు వెడల్పు రోడ్డు గా మార్చాలని అన్నారు. దానికి సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. పట్టణ సెంటర్లో వాణిజ్య భవనాల వద్ద రోడ్డు వెడల్పు ప్రాసెస్ ఎంతవరకు వచ్చిందో పరిశీలించారు. చండూరు బస్టాండ్ నుండి కనగల్ వైపు శివారు ప్రాంతం వరకు చేపట్టిన రోడ్డు డివైడర్ పనులను పరిశీలించి పలుమార్పు చేర్పులు చేశారు. రోడ్డు డివైడర్ మధ్యలో పచ్చగడ్డి లాన్ తో పాటు అందమైన చెట్లను పెంచేలా నిర్మాణం జరగాలన్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రోడ్డు వెడల్పు పనులతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి చండూరు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, దోటి వెంకటేష్ యాదవ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, నల్లగంటి మల్లేష్, కలిమికుండా జనార్దన్,గండూరి జనార్దన్, ఇరిగి వెంకటేశం, మంచుకొండ సంజయ్, బూతరాజు దశరథ,భీమనపల్లి శేఖర్, నేర్లకంటి రవికుమార్ పాల్గొన్నారు.

క్షేత్ర పర్యటనతో విద్యార్థులకు జ్ఞానం, వినోదం



- మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్

నవతెలంగాణ-కోదాడటౌన్

క్షేత్ర పర్యటనతో విద్యార్థులకు జ్ఞానంతో పాటూ వినోదం వస్తుందని మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ అన్నారు. ఆదివారం పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన ఎక్స్పోజర్ విజిట్, ఎడ్యుకేషన్ టూర్ వివరాలను ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ పత్రికలకు తెలిపారు. పిఎం శ్రీ పాఠశాల ఎక్స్పోజర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు శనివారం మేడారం, లక్నవరం, రామప్ప ,వరంగల్ ప్రాంతాల్లో ఎడ్యుకేషన్ టూర్ నిర్వహించినారు. పాఠశాల తరగతి గదులలో చదువుతోపాటు వివిధ ప్రాంతాలను సందర్శించడం ద్వారా వైవిధ్య భరితమైన ప్రజల జీవన విధానాలు, ప్రకృతి పరిసరాలపట్ల ప్రత్యక్షంగా అవగాహన కలుగుతుందని పర్యటన ఉద్దేశాన్ని తెలియజేశారు. ఈ పర్యటనలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మదర్‌డెయిరీ ఆస్తుల అమ్మకాలను ఆపాలి

నవతెలంగాన-చిట్యాల

నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆస్తులనుఅమ్మి అప్పులు కట్టేందుకు పాలకవర్గం తీర్మానించడం సరైనది కాదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రావణ్‌కుమార్ అన్నారు. చిట్యాల పట్టణకేంద్రంలో ఆదివారం ఆ పార్టీ పట్టణ సమితి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతులు శ్రమించి ఉత్పత్తి చేసిన లాభాలను సహకారసంఘం యాజమాన్యం స్వాహా చేయడం మూలంగానే కొన్నేండ్ల నుండి నష్టాల బాట పట్టిందన్నారు. ఈ నష్టాలకు బాధ్యులైన పాలకవర్గం పైన, అధికారుల పైన చర్యలు తీసుకుని, వారి నుండి రికవరీ చేయకుండా ఆస్తులు అమ్మి అప్పులు కట్టుకుంటూ పోతే అసలు మదర్‌డెయిరీ మనగడే ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఎండి.అక్బర్, వ్యవసాయకార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఎస్ఎ.షరీఫ్, పట్టణ నాయకులు బొలుగురు లింగయ్య, దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, దండిగ నర్సింహ పాల్గొన్నారు.

వసుదైక కుటుంబంతో మమతల దీపాలు వెలిగించిన పినాకిల్

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో వసుదైక కుటుంబం మాది, జగమంతా కుటుంబం మాది మరియు గ్రాండ్ పేరేంట్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నేటి బంధుత్వాలు నేడు తెగిన గాలిపటాలు భేషజాల సుడిగాలికి కొట్టుకు పోతున్న కాగితాలు ఆర్థిక సంబంధాల అడకత్తెరలో ముక్కలౌతున్న పోకచెక్కలుగా మారాయి. అందుకే హృదయంతో స్పందించి, మనసులో మదించి, ఆలోచనల అగ్ని కణం రగిలించి అక్షర లక్షలతో ముందుకు సాగుతున్నది పినాకిల్ పాఠశాల ఈ సందర్భంగా పినాకిల్ విద్యా సంస్థల అధినేత ఎస్.కె మదార్ మాట్లాడుతూ అనుబంధాల లోగిలి, రక్త సంబంధాల వాకిలి, ప్రేమానురాగాల కౌగిలి, మానవత్వానికి మనిషి జీవితానికి పేగుబంధానికి ప్రేమానురాగాలకి, రక్తబంధానికి నిదర్శనం మన బంధుత్వాలు, కుటుంబ వ్యవస్థ రోజు రోజుకు నశించిపోతుందని అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభతో సాంస్కృతిక కార్యక్రమాలను అలరించారు. అనంతరం తమ అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలను తము ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, శ్రేయోభిలాషులు, పురప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట



హైదరాబాద్‌లోని కొంగరకాలన్ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖ ఎలక్ట్రానిక్ ఎంఎస్‌సి ఐఫోన్ కంపెనీలో పని చేసేందుకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రుచిత అసోసియేట్ సభ్యులు విజయ్ తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్ కె ఎల్ కె డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువత పదోతరగతి, ఇంటర్, ఐటిఐ,డిప్లొమా పూర్తి చేసిన నిరుద్యోగులు అర్హులుగా పేర్కొన్నారు. ఈ కంపెనీలో పని చేసేందుకు సుమారు 2000 మంది ఉద్యోగులు కావాల్సి ఉందని తెలిపారు. అందుకోసం నిరుద్యోగ యువత దరఖాస్తులు తీసుకొని ఉద్యోగం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగానికి ఎంపికైన వారికి నెలకు వేతనంగా 15171 రూపాయలను ఇవ్వడంతో పాటు, డ్యూటీ సమయంలో రెండు సార్లు భోజనం,ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. బయట హాస్టల్ వసతి కోసం 2000 రూపాయలు అదనంగా చెల్లిస్తారన్నారు. ప్రతిరోజు ఉద్యోగాల నియామకం ఉంటుందని పేర్కొన్నారు.ఆసక్తిగల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా దయాకర్



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా సూర్యాపేటకు చెందిన వ్యాపారవేత్త బజ్జూరి దయాకర్ నియామకమయ్యారు. ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్యుల ఐక్యత సంఘ బలోపేతం కోసం కృషి చేస్తానని దయాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు బొమ్మిడి అశోక్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి పేరూరు అశోక్, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, మాజీ అధ్యక్షులు మాశెట్టి అనంత రాములు, మాజీ ప్రధాన కార్యదర్శి బండారు రాజా, తప్పే గాంధీ, బజ్జూరి శ్రీనివాస్, కోదాడ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-తుంగతుర్తి



తీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు.. తమ చిన్ననాటి స్మృతులను తలుచుకుంటూ ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు..తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి భవన్ లో శ్రీ విద్యాభారతి పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. జీవిత పోరాటంలో పాఠశాల విడిచిన అనంతరం తాము ఈ ఉన్నత స్థితికి కారణం ఉపాధ్యాయులు బోధించిన బోధనలతో పాటు వారి సూచనలు పాటించడం వల్ల తాము ఈ స్థితికి చేరుకున్నామని తెలిపారు. 22 సంవత్సరాలు తర్వాత మిత్రబృందం ఒక దగ్గరకు చేరుకొని తమ వయసు హెూదాలను మరిచి ఆనాడు చేసిన చిలిపి పనులను నెమరేసుకుంటూ గురువుల దండనలను వారి ఆప్యాయతను గుర్తుచేసుకొని ఉత్సాహంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము ఉన్నత స్థితికి ఎదుగుడానికి ఉపాధ్యాయులు అందించిన చదువు క్రమశిక్షణ అని తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ప్రేమ ఆప్యాయత క్రమశిక్షణ చదువు పట్ల శ్రద్ధ పట్టుదల ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, ఉపాధ్యాయులు ఎండి నసీరుద్దీన్, తాళ్ల పెళ్లి సోమన్న,గట్టు వెంకటేశ్వర్లు, బ్రహ్మచారి, పూస పెళ్లి వెంకన్న, బుర్ర శ్రీనివాస్, అంబటి రమేష్, పూర్వ విద్యార్థులు కటకం సురేష్, కాసం నవీన్, శ్రీశైలం, దాసరి మమత, రాగి శ్రీలత, పురుషోత్తం, లావణ్య, అనిత, తాటికొండ చైతన్య, హేమలత, యశోద, శ్రీనివాస్, వెంకన్న, నరేందర్, రామాంజి, యాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు 237 మంది హాజరు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ లోని బీసీ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన 5వతరగతి గురుకుల ప్రవేశ పరీక్షకు గాను 239 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 237 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై నట్లుగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఆదివారం తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు నాయకులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చౌటబావి గ్రామానికి చెందిన సోమ కిషన్‌రెడ్డి కుమారుని వివాహ మహోత్సవంలో మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, సామయుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాఫీగా సాగిన సీఎం పర్యటన









నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి సువర్ణదివ్య విమాన రాజగోపురం మహా కుంభాభిషేకం సంప్రోక్షణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనేదుకు ఆదివారం గుట్టకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సాఫీగా సాగింది. ముందుగా హెలికాప్టర్‌లో వస్తారని భావించారు కానీ రోడ్డు మార్గంలోనే ఆయన కుటుంబసమేతంగా వచ్చారు.ఉదయం 11 .12కు కొండపైకి రాగా 11.22 కు యాగశాలలో పూజలు నిర్వహించారు.11:34 కు విమానగోపురం పైకి వెళ్లి పూజలు చేశారు.11 43 కి సుదర్శన్ చక్రానికి గో ప్ర ం ం సంప్రోక్షణ పూజ నిర్వహించారు.11:56 ఆలయంలోకి వెళ్లగా 12 గంటలకు గర్భాలయ దర్శనం పూర్తి చేసుకొని ఆలయం నుంచి బయటికి 12:20కి వేద ఆశీస్సులు సాఫీగా సాగిన సీఎం పర్యటన 11 12 కు కొండపైకి రాగా 11 22 కు యాగశాల ప్రవేశం, 11:34 విమాన గోపురం పైకి పూజలు, 11 43 సుదర్శన్ చక్రానికి పూజ పైన గోపురం సంప్రోక్షణ పూజ,11:56 ఆలయంలోకి 12 గంటలకు దర్శనం పనులు,రెండుకు గర్భాలయ దర్శనం 12.18 ఆలయం నుంచి బయటికి 12:20కి అర్చకులు వేద ఆశీస్సులు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.